# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 21 మే, 2026 | పేజీలు : 08


## జాతీయ మహాసభల్లో పాల్గొన్న భూపాలపల్లి ఏఐటియుసి నాయకులు




2



# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :**

రైతులు పండించిన ప్రతి పంట గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా అధికారులందరు తహాశీల్దారు, ఎంపిడివోలు, ఏవోలు, ఎపిఎంలు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు సంబంధిత శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో డాటా ఎంట్రి, ట్రక్ పీట్ జనరేషన్ ప్రక్రియలో ఏలాంటి తేడాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. 24 గంటల్లో పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సహకరించడం లేదని, ప్రతి రైస్ మిల్లులో ఎంత ధాన్యం అన్‌లోడ్ చేశారని, వెంటనే వివరాలను సేకరించాలని, నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపిడివోలు, తహాశీల్దారులు సమన్వయంతో పని చేయాలని, వెంటనే రవాణ, అన్‌లోడింగ్ ప్రక్రియను సజావుగా జరిగిల చూడాలని కోరారు. మండలాల వారీగా మిల్లర్ల వారిగా ధాన్యం కొనుగోఉలు కేంద్రాల్లో బ్యాబ ఎంట్రీలు, ట్రక్ పీట్ జనరేషన్ వివరాలను తయారు చేసి పర్యవేక్షించాలని అదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 5,32,655 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. య5,573 మంది రైతుల్లో రూ. 89.85కోట్లు జమ చేసినట్లు మార్కెటింగ్ డిఎం శ్రీకాంత్ తెలిపారు. ఈ సమావేశంలో ఆడిషనల్ కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హరితి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నేటి నుండి సరస్వతి అంత్య పుష్కరాలు

### హాజరు కానున్న రాష్ట్ర మంత్రులు, గవర్నర్
### కాశీ పీఠాధిపతితో ప్రారంభం కానున్న పుష్కర స్నానాలు
### 30 నుండి 40 లక్షల మంది పుణ్య స్నానంలో పాల్గొన్న భక్తులు... అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు
### కంచి స్వామీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ తొలి పుష్కర స్నానం

**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర ఆలయంలో గోదావరి త్రివేణి సంగమ తీరాన అత్యంత వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు నేటి నుండి జూన్ 1 వరకు 10 రోజుల పాటు అత్యంత వైభవంగా పుష్కరాలు జరగనున్నాయి. దీంతో కాళేశ్వరానికి పుష్కర శోభ సంతరించుకుంది. అత్యంత వైభవంగా నిర్వహించే అంత్య పుష్క రాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేశారు. కాళేశ్వర పుష్కర ఏర్పాట్లకు సుమారు 30 కోట్లతో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ పుష్కరాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు రాష్ట్ర మంత్రివర్గం హాజరు కానున్నారు. కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి 21న 5:43 గంటల కు పుష్కర స్నానం ఆచరించడంతో అంత్య పుష్కరాలు ప్రారంభమవుతాయి అదే రోజు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల పుష్కర స్నానం ఆచరించనున్నారు. అంత్య పుష్కరాలకు సుమారు 30 నుండి 40 లక్షల భక్తులు దర్శించుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పది రోజులపాటు ప్రతిరోజు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని పుణ్యస్నానాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు.

**అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ తరువాయి 2లో..

# ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



2



# ల్యాండ్ పూలింగ్ పనుల పరిశీలన

### అభివృద్ధి– ఆదాయ వృద్ధికి ల్యాండ్ పూలింగ్ దోహదం
### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** జిల్లాలోని ఆత్మకూర్ మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లే అవుట్ ల్యాండ్ పూలింగ్‌ను బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ల్యాండ్ పూలింగ్, లేఅవుట్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి, పనులను మరింత సమర్థవంతంగా చేపట్టాలని పలు తరువాయి 2లో

# నేటి నుండి సరస్వతి అంత్య పుష్కరాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆది పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద క్వయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 30.63 కోట్ల నిధులను కేటాయించింది. రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 మరుగుదొడ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. 300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు ఏర్పాటు కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకు గాను వైద్యులు, వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బంది దిని 300 మందిని ప్రత్యేకంగా నియమించారు.

**245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ కై ప్రత్యేక ఏర్పాట్లు**

ఈ సారి సరస్వతీ అంత్య పుష్కరాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియా లతో పాటు ఘాట్స్, దేవాలయం తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బంది దిని నియమించారు.

**100 మంది గజ ఈతగాళ్ల నియామకం**

పుష్కర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా 100 మంది గజ ఈతగాళ్లను నియమించారు. వీటితోపాటు సేఫ్టీ బోట్స్, లైఫ్ రింగ్స్, ఎస్.డి.ఆర్.ఎఫ్ టీంలను నియమించారు.

## ల్యాండ్ పూలింగ్ పనుల పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా లేఅవుట్, రహదారులు, ప్లాటింగ్ పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని అన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా ప్రజలు తమ భూములను అభివృద్ధి కోసం అందించడం వల్ల వారి భూముల విలువ పెరగడంతో పాటు ఆదాయం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే అభివృద్ధి చెందిన లేఅవుట్ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ, పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రణాళికాబద్ధమైన లేఅవుట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో ఆధునిక లేఅవుట్లను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా పిఒ అజిత్ రెడ్డి, స్థానిక సర్పంచ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో మోసం చేయొద్దు

ఎంఎల్ఎ గండ్ర

ప్రజాపక్షం/చిట్యాల: ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్ బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి చిట్యాల మండలంలోని కైలపూర్ శివారులోని శ్రీ మహావీర రైస్ మిల్లు, శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని మిల్లర్లు హమాలిని పెంచి దిగుమతి వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల, జిల్లా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చరిత్ర వారసత్వ సంపదను కాపాడుకోవాలి

పర్యాటక ప్రాంతాల చరిత్రాత్మక కట్టడాల ప్రాధాన్యత భావితరాలకు అందాలి

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




ప్రజాపక్షం/లింగాలఘణపురం : చరిత్రక సంపద సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత అని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాల నేపథ్యంలో, బుధవారం హెరిటేంట్ వాక్ లో భాగంగా బుధవారం మండలంలోని జీడికల్ గ్రామంలోని చేవర్తి నుండి పురాతనమైన ఆలయం శ్రీరామచంద్రస్వామి దేవాలయం వరకు ఎరిటెంట్ వర్క్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఘా సంపన్నమైన చరిత్ర మరియు సాంస్కృతిక వారసత్వాన్ని భావితారాలకు తెలియజేయాలని వారు తెలిపారు. జిల్లా పర్యాటక ప్రాంతాల ఉనికి భావిచారాలకు అందాలని జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలకు ఆకాంక్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. శ్రీరాముని వీరత్వానికి ప్రతీతిగా రెండో భద్రాదిగా పేరుగాంచిన, ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. టూరిజం గైడ్ కి సంబంధించిన పోస్టర్ను కలెక్టర్ అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి, నరసింహారావు, ఎంపీడీవో శివశంకర్ రెడ్డి, దేవాలయ యువ వంశీ, ఆలయ చైర్మన్ మూర్తి, గ్రామస్తులు, టిఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్/చెన్నారావుపేట: స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి బాధితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్‌కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పనితీరును అడిగి తెలుసుకోవడంతో పాటుస్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనా కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ముంద స్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు.నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

## దాతృత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు



ప్రజాపక్షం/కమలాపూర్ : కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామపంచాయతి గ్రంథాలయం అభివృద్ధి కోసం గోవర్ధనగిరి నర్సయ్య శర్మ రూ. 50వేల విలువ గల 6 , 10 కుర్చీలు, 10 ప్యాడ్స్, 2 బుక్ ర్యాక్స్ అందజేయడం జరిగింది. అదే విధంగా కొయ్యడ స్రవంతి రాజు 13వ వార్డు మెంబర్ 10 చైర్స్, మాజీ జడ్పిటిసి మారపెల్లి నవీన్ కుమార్ రూ. 5వేల విలువ గల సీలింగ్ ఫ్యాన్ లు అందించి ఉదారతను చాటుకున్నారని, వారిని శాలువాలతో గ్రామసర్పంచ్ ముండెద్దుల రమ నాగరాజు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రంథాలయ అభివృద్ధికి అందరి సహకారంతో విద్యార్థులకు, యువతకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి పాలకవర్గంతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చైన్‌స్నాచర్ అరెస్టు..

ప్రజాపక్షం/నర్సింహులపేట : మండలంలో దొంగతనాలకు పాల్పడిన చైన్‌స్నాచర్ పట్టుకుని అరెస్టు చేసినట్లు డీఎస్పీ కృష్ణకిషోర్ బుధవారం తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అమర్‌సింగ్ తండాకు చెందిన నిందితుడు గుగులోతు రమేష్ జల్సాలకు అలవాటు పడి ఈజీగా మనీ సంపాదించాలని దొంగతనాలకు పాల్పడుతున్నాడని చెప్పారు.ఈ క్రమంలో మారు మూల తండాల్లో ఆరు బయట నిద్రపోతున్న వారిని టార్గెట్ చెసుకుని దొంగతనం చేయాలనుకున్నాడు.పాండ్య తండాలో గుగులోతు వీరన్న ఆరు బయట నిద్రపోతుండగా మెడలోని బంగారు చైన్ కట్టర్ సహాయంతో కట్ చేస్తుండగా నిద్ర నుండి లేవడంతో పారిపోయాడు.కాగా అదే రోజు రాత్రి లావుడ్యా స్వాతి కాళ్ళ పట్టీలు లాక్కునే ప్రయత్నం చేయగా వారు పట్టుకునే ప్రయత్నంలో నిందితుడు తన వెంటతెచ్చుకున్న వస్తువులను వదిలేసి పారిపోయాడు.స్థానిక ఎస్సై బానోతు వెంకన్న వంతెనవద్ద వెహికల్స్ చెక్ చేస్తుండగా నిందితుడు గుగులోతు రమేష్ అనుమానాస్పదంగా కనిపించడంతో విచరించగా తాను పాండ్య తండాలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. ఎంతో చాకచక్యంతో కేసును చేధించిన ఎస్సై బానోతు వెంకన్నను మరియు పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.ప్రజలు రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించరాదని ఒకవేళ నిద్రపోయిన విలువైనా ఆభరణలు ధరించవద్దని వాటిని సురక్షిత ప్రాంతంలో భద్రపరిచి అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.

## జాతీయ మహాసభల్లో పాల్గొన్న ఏఐటీయుసి నాయకులు

ప్రజాపక్షం/భూపాలపల్లి : ఇండియా మైన్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎండబ్ల్యూఎఫ్) జాతీయ మహాసభ ఒడిశా రాష్ట్రంలోని పూరీ నగరంలో జరుగుతున్న ఈ మహాసభకు భూపాలపల్లి ఏఐటీయూసీ నాయకులు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ఆసిఫ్ పాషా, కరీముల్లా, అహ్మద్ ఖాన్, పి.శ్రీనివాస్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ మహాసభలో గని కార్మికుల సమస్యలు, కార్మిక హక్కుల పరిరక్షణ, సింగరేణి భవిష్యత్తు, ప్రైవేటీకరణ, లేబర్ కోడ్స్ వ్యతిరేక పోరాటాలు మరియు కార్మిక సంక్షేమ అంశాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడూ ముందుం డి పోరాడుతుందని వారు పేర్కొన్నారు.

## యువతే భవిష్యత్‌కు దారిదీపం

హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి




ప్రజాపక్షం/హనుమకొండ : యువతే భవిష్యత్‌కు దారిదీపమని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడల వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో “యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ – లీడ్ విత్ విజన్, ఇన్‌స్పైర్ ది ఫ్యూచర్” కార్యక్రమాన్ని హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రవి హాజరై మాట్లాడారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. యువత లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న యువజన కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్, పెయింటింగ్ పోటీలలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతలు మండల పరశురాములు, గంగోజుల నరేష్, ఆకులపల్లి మధు హాజరై యువతకు ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు. ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మల్లయ్య హాజరై ప్రభుత్వ ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్, హనుమకొండ ఇంచార్జి నయీమ్, డీఎస్ఏ కోచ్ లు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ స్టాఫ్, మహిళలు, యువకులు, విద్యార్థులు, సిబ్బంది, యువజనులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో అధికారుల నిర్లక్ష్యం



26వ వార్డుల కౌన్సిలర్ మండల శ్రీదేవి

ప్రజాపక్షం/ నర్సంపేట : మున్సిపాలిటి లో చెత్త సేకరణలో అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని, అధికారులను అడిగితే వాహనాల కొరత అంటూ తప్పించుకుంటున్నారని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. నర్సంపేట పట్టణంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30వార్డులలోని చెత్త సేకరణపై నిర్లక్ష్యం జరుగుతుందని, నూతన పాలకవర్గం రాగానే వార్డుల ట్రాలీ డ్రైవర్లను మార్చి ఏదో పెద్ద మార్పు చేస్తున్నట్లు హడావుడి చేశారే తప్పా, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. గతంలో ప్రతి చెత్త బండికి ఒక డ్రైవర్, ఒక కార్మికుడు ఉండేవారని, కాని ఇప్పుడు కార్మికుడిని తొలగించి కేవలం డ్రైవర్ తోనే చెత్త సేకరణ చేయిస్తున్నారని, దీని వల్ల గృహిణులే స్వయంగా వచ్చి బండిలో చెత్త వేయాల్సి వస్తోందని, దీనిపై స్థానిక మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయమై అధికారులను అడుగుదామనుకుంటే అం దుబాటులో ఉండ దంలోని మహిళలు, ప్రజలు ఆరోపిస్తున్నారని, ఇలాగైతే తాము ఓట్లేసి గెలిపించిన స్థానిక ప్రజలకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : యంగ్ స్టార్ ఎన్టీఆర్ మంచి సినిమాలు చేసి ప్రజల మనసులు గెలుచుకున్నాడని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ పంజా పేర్కొన్నారు. ఆల్ ఇన్ వన్ ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కాశిబుగ్గలోని మదర్ థెరిస్సా ఆశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ స్టేట్ కన్వీనర్ పంజా రాంబాబు ఆధ్వర్యంలో రాంబాబు కార్యక్రమం కేక్ కటింగ్ చేసి వరంగల్‌లోని ఎంజిఎం హాస్పటల్‌లో రక్తదాన శిభిరం కార్యక్రమం నిర్వహించారు. ఎంజిఎం సూపరింటిండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కంచర్ల శివకుమార్ పెద్దయెత్తున ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ తమ అభిమాన హిరో ఎ న్టీఆర్ మంచి సినిమాలు చేసి ప్రజల అభిమానుల మన్ననలు పొందాలని ఆయన అ న్నారు.

# పసర ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరేనా…?

## మంత్రి సీతక్క చొరవతో పసర గ్రామానికి బస్టాండ్ నిర్మిలించాలని ప్రజల విజ్ఞప్తి

ప్రజాపక్షం/గోవిందరావుపేట : మండల కేంద్రంలోని పసర గ్రామానికి సమగ్ర బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క ను స్థానిక ప్రజలు వ్యాపారులు భక్తులు వినయపూర్వకంగా కోరుతున్నారు రోజురోజుకు వ్యాపార రవాణా భక్తి కేంద్రంగా ప్రాధాన్యత పెరుగుతున్న పసర గ్రామంలో సరైన బస్ స్టాండ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సుమారు 50కి పైగా గ్రామాలకు పసర ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది పరిసర గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకులు వ్యవసాయ అవసరాలు వ్యాపార కార్యకలాపల కోసం ప్రతిరోజు పసర కు చేరుకుంటున్నారు అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానానికి వెళ్లే భక్తులకు కూడా పసర ప్రధాన ప్రయాణ మార్గంగా ఉండటంతో నిత్యం భారీగా రాకపోకలు కొనసాగుతున్నాయి అయితే ఇంతటి ప్రాధాన్యత కలిగిన గ్రామంలో బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఎండలోనూ వానలోనూ రోడ్లపైనే బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది ముఖ్యంగా మహిళలు వృద్ధులు విద్యార్థులు భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు తాగునీరు విశ్రాంతి ప్రదేశం మరుగుదొడ్లు వంటి ప్రాథమిక వసతులు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని పసర గ్రామానికి ఆధునిక సదుపాయలతో కూడిన బస్టాండ్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు బస్టాండ్ ఏర్పాటుతో పసర గ్రామానికి అభివృద్ధికి కొత్త దిశ లభించడమే కాకుండా పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు

**ప్రయాణికుల కోసం పసరలో బస్టాండ్ నిర్మించాలి**

సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

మారుమూల ప్రాంతాలకు కేంద్రంగా ఉన్న పసర గ్రామంలో వెంటనే బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హనుమకొండ ఏటూరునాగారం జాతీయ రహదారిపై ఉండటంతో నిత్యం భారీగా రాకపోకలు సాగుతున్నప్పటికీ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా మహిళలు విద్యార్థులు ఎండా వానలో రోడ్లపైనే బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు బస్టాండ్ నిర్మించి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# కృత్రిమ మేధస్సు, జీవన నైపుణ్యాలపై ఉచిత శిక్షణ

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి రామ్మోహన్

ప్రజాపక్షం/ములుగు : కృత్రిమ మేధ, జీవన నైపుణ్యాలపై నాలుగు రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సాంకేతికతలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ అనే సంస్థలో కలిసి జూన్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ ఆపై చదువుతో పాటు 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే సాధారణ సాంకేతిక కాలం ఇప్పుడు ప్రత్యేకంగా కృత్రిమ మేధస్సు కాలంగా మారుతున్నదని, ప్రతి ఒక్కరి జీవితంలో కృత్రిమ మేధ ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు హనుమకొండ లష్కర్ బజారులోని బిసి స్టడీ సర్కిల్‌లో ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత పత్రాలు, ఫోటోలు తీసుకురావాలని, మరిన్ని వివరాలకు 0870..2571192 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



కాట్రపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ పద్మ బ్రహ్మాచారి

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏకశిలా హాస్పటల్లు మినస్ హాస్పటల్, లక్ష్మీ నరసింహ హాస్పటల్, అగర్వాల్ కంటి హాస్పటల్ హనుమకొండ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి, వైద్యులు కూందురు వెంకట్ రెడ్డి, కూందురు కరుణాకర్ రెడ్డిలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామ ప్రజల కోసం ఇక ముందు కూడా మరెన్నో నిర్వహిస్తామని, ప్రజలు ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఇలాంటి వైద్య సేవలు మరెన్నో మా గ్రామానికి అందించాలని హాస్పటల్ యజమాన్యాన్ని కోరారు. అనంతరం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతునన రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రణధీర్, డాక్టర్ వీరేష్, డాక్టర్ అశోక్, డాక్టర్ అనూష, డాక్టర్ వి లావణ్య, డాక్టర్ సింధూర, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉప సర్పంచ్ గుండ్లపల్లి మధు, వార్డు సభ్యులు చిట్యాల వెంకన్న, కొలుకొండ ప్రశాంత్, మహమ్మద్ యాస్మీన్ హుస్సేన్, ముప్పిడి మమత సంజీవ, వెల్పుగొండ ఉమాబిక్షపతి, మహమ్మద్ హఫీజ అన్వర్, కందుకూరి నరేందర్, మహమ్మద్ నాసర్, గుమ్మడి రాజు, ఎలేంద్ర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

## మండల కేంద్రంలో నేడు రాజీవ్ గాంధీ వర్ధంతి

ప్రజాపక్షం/గోవిందరావుపేట : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం నేడు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో ఉదయం 8 గంటలకు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల స్థాయి గ్రామ స్థాయి నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కట్టుబడి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# దీక్షకుంట చెరువు కట్ట మరమ్మత్తు పనులకు శ్రీకారం

## రూ.30 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో చెరువు కట్ట మరమ్మత్తు పనులను నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు ప్రారంభించారు. నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ.30లక్షల నిధులు మంజూరు కావడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మత్తులతో రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి వ్యవసాయానికి మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండలాధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు అడ్వకేట్ బండి శివకుమార్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతి రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, గ్రామ సర్పంచ్ జమండ్ల భూలక్ష్మి ,వెంకటేశ్వర్‌రావు, రావులపెల్లి రాజు, చీర కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సూదనపు ఉపేందర్‌కు ఘన నివాళి

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ పట్టణానికి చెందిన సూదనపు ఉపేందర్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన పార్థివ దేహానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ప్రజాపక్షం/ములుగు : ఎన్నికల సమయంలో రైతులకు పెద్దయెత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యిందని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్ర స్థాయిలో విమర్శించారు. 45 రోజుల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికి, నేటికి 50 రోజులు గడిచినా పూర్తి స్థాయిలో రైతులకు డబ్బులు అందలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం రెండు ఎకరాల వరకే రైతు భరోసా చెల్లించి, మిగతా రైతులను నిరాశలోకి నెట్టిందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం సరైన సమయంలో పెట్టుబడి సాయం అందించకపోవడం రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ,




గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జంపన్న ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రైతులు, వ్యవసాయం గుర్తుకు వస్తాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారని గుర్తు చేశారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి సీజన్‌కు ముందుగానే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. అదే విధంగా ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించారని అన్నారు. ఈ రోజు గ్రామాల్లో రైతులు కెసిఆర్ పాలనను గుర్తు చేసుకుంటూ అప్పటి పరిస్థితులు బాగుండేవని చర్చించుకుంటున్నారని జంపన్న పేర్కొన్నారు. రైతులను ఆదుకున్న నాయకుడు కెసిఆర్ అని రైతులు ఇప్పటికి భావిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి రైతులను మోస చేస్తోందని ఆరోపించిన ఆయన, వెంటనే రైతు భరోసా నిధులను రైతులందరికి పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే మార్చుకోవాలని, లేకపోతే రైతాంగం తరుపున పెద్దయెత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ముందుండ కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రతినిధులు రాయిశెట్టి ఉపేందర్, పల్లె కుమార్, పంతం సురేందర్, బంధు మహేందర్, వెల్తూరి మల్లేశ్, ఎండి.అమీర్, వెలిశాల శ్యామ్‌లు కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులను గుర్తించేందుకు కేశవరావు నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణ కోసం తమ విలువైన చదువులను, జీవితాలను త్యాగం చేసి బైండోవర్లు, అక్రమ కేసులు సైతం లెక్క చేయకుండా జైళ్లలో వేసినా ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమకారులకు ఆదరణ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థి ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని, నెలకు రూ.25వేల పింఛన్, హెల్త్ కార్డులు, ఉద్యమకారుల సంక్షేమం కోసం వెయ్యి కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అర్హులైన విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని, అమరులైన అమరవీరుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

## రాజన్‌పల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు మండలంలోని రాజన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనం గ్రామ అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండలంలోని తెజవత్ రామ్‌సింగ్ తండాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన ఓ ఇందిరమ్మ ఇంటిని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ప్రతి పేద కుటుంబానికి సోంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రజలకు మెరుగైన మైలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో రాజన్‌పల్లి సర్పంచ్ జాటోత్ మంగమ్మ రవి నాయక్ ఉపసర్పంచ్ శ్రీనువాస్ సామల రాజశేఖర్ విజయ్ లచ్చమ ఈర్య యాకయ్య నాయకలు మాదవపెద్ది రమేష్‌చంద్రర్‌రెడ్డి ఎడ్ల నరేష్‌రెడ్డి చిట్టె వెంకన్న బొల్లికొండ మధు అర్రె వీరస్వామి తదితరులు పాల్గోన్నారు.

## ఇంటర్వ్యూలకు 65 మంది హాజరు

**ప్రజాపక్షం /నడికూడ:** నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 92 అందులో ఇంటర్వ్యూ కి 65 మందికి పైగా హాజరయ్యారని నడికూడ మండల ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, ఎస్సీ కార్పోరేషన్ నుండి బాల సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మందుల దుకాణాల బంద్‌కు సిపిఐ మద్దతు



**ప్రజాపక్షం/మరిపెడ:** ఆల్ ఇండియా మెడికల్ షాప్స్ అసోషీయెషన్ మెడికల్ షాపుల బంద్‌కు పిలుపు నిచ్చిన నేపద్యంలో బుధవారం మహబుబాబాద్ జిల్లా మరిపెడ లోని మెడికల్ షాపు నిర్వాకులు బందులో పాల్గోనగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్బంగా ఆయన మట్లడుతూ అన్‌లైన్ కార్పోరేట్ మెడికల్ షాపులు భారీ డిస్కౌంట్‌లతో ఇంటి ముందుకే తెచ్చి మందులు అందిస్తూ ఉండటంతో దేశావ్యాప్తంగా ఉన్న చిన్న చిన్న మందుల దుకాణాలు వ్యాపారాలు చేయలేక దెబ్బతింటున్నయని ఆయన అవేదన వ్యక్తంచేశారు.చిన్న మధ్యతరగతి మెడికల్ షాపు నిర్వాకులు తీవ్ర ఆర్దిక సంక్షోభం ఏదుర్కోంటున్నారని షాపు కిరాయిలు,విద్యుత్ బిల్లులు,ఉద్యోగుల జీతాలు చెల్లించలేక పోతున్నరని,మందుల కోనుగోలు ఖర్చులు రోజు రోజుకు పెరుగుతున్నయని వ్యాపార నిర్వహాణ కష్టంగా మారిందని అన్నారు.కార్పోరేట్ కంపెనీలు భారీ పెట్టుబడులతో కోట్లు కుమ్మరించి మర్కేట్ తమ ఆధీనంలోకి తెచ్చుకున్నయని చిన్న వ్యాపారులను పూర్తిగా దెబ్బతీస్తూ న్నయని అన్నారు.సాదరణ ప్రజానికానీకి చిన్న మెడికల్ షాపులు అందుబాటులో ఉంటు సేవలు అందిస్తాయని అలాంటి షాపులను రక్షించల్సిన భాద్యత ప్రభుత్వంపైన ఉందన్నరు.కాని ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు అనుకులంగా వ్యవరించడం దారుణమని అన్నారు.అన్‌లైన్ మెడిసన్ విక్రయలపై కఠిన చర్యలు తీసుకోని కార్పోరేట్ మెడికల్ చైన్ల దోపిడి అరికట్టలనీ ప్రభుత్వన్ని ఆయన డిమండ్ చేశారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన

### మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/హనుమకొండ :** పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు మోదీ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తైన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు పెరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, మాధవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు నాయిని లక్ష్మి రెడ్డి, బంక సంపత్, తౌటం రవీందర్, అలువాల కార్తీక్, తోట పవన్, గుంటి స్వప్న, సాగరిక డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయుల నాటి పురాతన శివాలయంలో హెరిటేజ్ వాక్




**ప్రజాపక్షం/గూడూరు:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99వ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని12 వ శతాబ్దానికి చెందిన కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో బుధవారం హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని గూడూరు సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ అధ్యక్షతన జరిగింది. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేయడం పురాతన కట్టడాల పరిరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా హెరిటేజ్ వాక్ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిఎల్పిఒ స్వరూప రాణి ఎంపిడీవో పృథ్వీరాజ్ పాల్గొని ఆలయ చారిత్రక విశిష్టతను వివరించారు. కాకతీయుల కళా వైభవానికి నిదర్శనంగా నిలిచిన ఈ దేవాలయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనువాస్, నాయకులు రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, తంగళ్లపల్లి సునీల్, శ్రీను, పాపాని శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తూరులో ఘనంగా గంగమ్మ తల్లి వేడుకలు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని గుర్తూరు గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి జాతర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగపుత్ర కులస్తులు డప్పు చప్పుళ్ల నడుమ ఆట,పాటలతో నృత్యాలు చేస్తూ జల బిందెలు, నైవేద్య ంతో కూడిన బోనాలను దేవాలయానికి తీసుకెళ్లి గంగమ్మ విగ్రహాలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం ముఖ్య నాయకులు పిల్లి నాగరాజు, పిల్లి వెంకన్న, సింగారం కుమార్, సింగారం శ్రీనివాస్, సింగారం చందర్, సిం గారం మురళి, పిల్లి ఐలయ్య, పిల్లి శ్రీను, సింగారం రాజు, పిల్లి ఉప ్పన్న, సత్తయ్య, దయాకర్, రమేశ్, విజయ్, అశోక్, శ్రీనివాస్, కిర ణ్, సతీశ్, బయ్యాలు, కొమురయ్య, వెంకటయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మురళీ నాయక్ పరామర్శ

### దంపతుల మృతిపై ప్రగాఢ సానుభూతి
### ప్రభుత్వ సహాయం అందిస్తామని భరోసా




**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండలం వెంగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని పల్యతండాకు చెందిన దంపతులు బోడ రమేష్ బోడ పుల్లమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఖానాపురం సమీపంలో జరిగిన ఘూర రోడ్డు ప్రమాదంలో దంపతులు అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళిఒ నాయక్ బుధవారం బాధిత కుటంబాన్ని పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగాని వాళుర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పి ంచారు. అలాగే కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని ప్రమాదంలో కుటుంబ పెద్దలను కోల్పోవడం ఎంతో బాదకరమని పేర్కోన్నారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అం దేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ నాయకలు మాదపెద్ది రమేష్‌చంద్రర్‌రెడ్డి నెక్కోండ మార్కెట చెర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి చిట్టె వెంకన్న బొల్లికొండ మధు ఉపసర్పంచ్ చంటి స్వామి అర్రె వీరస్వామి యాకయ్య పాల్గోన్నారు.

# విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఒరిజనల్ బిల్లులు, స్టాక్ రిజిస్టర్ తప్పని సరి
### వానాకాలం 2026 సన్నాహక సమావేశంలో కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :** ఎరువులు, విత్తనాల విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు ఒరిజినల్ బిల్లులు, స్టాక్ రిజిస్టర్ తప్పక ఉండాలన్నారు. 2026 వానాకాలం సన్నాహక సమావేశం బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ఎవరు అనుమతి, నాణ్యత లేని విత్తనాలు విక్రయించరాదన్నారు. ప్రభుత్వం గుర్తించిన కంపెనీల విత్తనాలు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలన్నారు. తెల్లపేపర్ల మీద అమ్మకాలు జరగొద్దని, ఒరిజినల్ బిల్లులు తప్పక ఉండాలన్నారు. డీలర్లు అందరు తమ వద్ద ఉన్న విత్తనాలు, ఎరువుల స్టాక్ వివరాలు బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. గత సంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో అదే స్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలో వ్యవహరించాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులే విక్రయించాలని ఆదేశించారు. రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, వంటివి జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, మండల స్థాయిలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల సరఫరా ఎంతో సున్నితమైందని, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటుందన్నారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు విక్రయించినట్లు అయితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని, డిఆర్‌డిఒ పిడి భాస్కర్, ఫర్టిలైజర్ వ్యాపారులు, డీలర్లు పాల్గొన్నారు.

**22న జరిగే జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మే 22న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కోరారు. బుధవారం ఆయనొక ప్రకటన చేస్తూ ఈ నెల 22న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కోసం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహణ కోసం సిపిఓను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లా పరిషత్ సిఈఓ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వయిస్తారన్నారు. అదనపు కలెక్టర్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళా శక్తి, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, విద్యా, సంక్షేమ పథకాల అమలు వంటి పథకాలపై ఆయా శాఖల వారిగా ప్రజెంటేషన్ ఉంటుందన్నారు

## కలెక్టర్‌కు సరస్వతి
## అంత్య పుష్కరాల ఆహ్వానపత్రిక అందజేత



**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** శ్రీసరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ తరుపున అసిస్టెంట్ కమిషనర్ నల్గొండ, పాలకుర్తి ఈవో లక్ష్మి ప్రసన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. వారి వెంట చిల్పూర్ గుట్ట ముఖ్య అర్చకులు బ్రహ్మణపల్లి రవీందర్ శర్మ, మహేష్, రాజేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## చెరువు నిండా నీరు..
## రైతు పొలాలు మాత్రం ఎడారి
### నాగారం గ్రామ రైతుల ఆవేదన

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలోని పెద్ద చెరువు తూము మరమ్మత్తులు లేక మూడు సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువులో సమృద్ధిగా నీరు నిల్వ ఉన్నప్పటికి తూము దెబ్బతినడంతో పంట పొలాలకు ఒక్క చుక్క నీరు కూడా చేరని పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్తున్నప్పటికి ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువు తూము మరమ్మత్తు పనులు చేపట్టి ఈ ఏడాదైనా పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని నాగారం గ్రామ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గణపేశ్వరాలయం
## కోటగుళ్ళలో హెరిటేజ్ వాక్
### 99 రోజుల ప్రజా ప్రణాళిక లో కార్యక్రమం

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధి గాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యువజన క్రీడల శాఖ జిల్లా పురావస్తు శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా హెరిటేజ్ వాక్ బుధవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో గణపురం ప్రధాన రహదారి నుండి కోటగుళ్ల దేవాలయం వరకు హెరిటేజ్ వాక్ జరిగింది. ఈ కార్యక్రమంలో గణపురం ఉప సర్పంచ్ కృష్ణ గౌడ్,జిల్లా పురావస్తు శాఖ డైరెక్టర్ బుజ్జి , సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్, జిల్లా యువజనక్రీడల శాఖ సిబ్బంది ఎం శివసాగర్, కోటగుళ్ళు ఆర్కియాలజీ సెక్యూరిటీ గార్డు నల్లగొండ రాజు గౌడ్, యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండల కేంద్రానికి చెందిన నామోజు వీరాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలను అందించారు. దేవగిరి సౌజన్య అనిల్ శర్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కోశాధికారి ఒద్దె కుమారస్వామి, జీడి సమ్మయ్య, మృతుని కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## కోటలో హెరిటేజ్ వాక్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న యువజన క్రీడలు, పర్యాటక వారోత్సవాల మూడవ రోజు కార్యక్రమాలు బుధవారం వరంగల్ ఫోర్ట్‌లో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా వరంగల్ కోటలోని స్వయంభూ శివాలయం ఆలయం వద్ద నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, జడ్పి సిఈఓ రామ్‌రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, యూత్ అండ్ స్పోర్ట్స్ అనిల్, ఖిలా వరంగల్ తహసీల్దారు ఇక్బాల్, జిల్లా అధికారులు, విద్యార్థులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వారసత్వ కట్టడాల పరిరక్షణ, చారిత్రక ప్రాధాన్యతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ హెరిటేజ్ వాక్ నిర్వహించారు. చారిత్రక ప్రదేశాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చరిత్ర, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వరంగల్ కోటలో గైడ్ హమ్మద్ కాకతీయ ప్రాశస్త్యాన్ని అన్ని కళ్లకు కట్టినట్లు వివరించినందుకు వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# కొనుగోలు రవాణాలో మరింత వేగవంతం చేయాలి

### పెండింగ్ ఆన్ లోడింగ్ మీద
### ప్రత్యేక దృష్టి నిర్వహించాలి
### జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, ధాన్యాన్ని తరలించేందుకు మరింత వేగవంతం చేయాలని, లోడింగ్ అన్ లోడింగ్, మీద ప్రత్యేక దృష్టి నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం మండలంలోని జీడికల్ గ్రామంలోని గల, ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మాత్తికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను నిశితంగా ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో జరిగిన కొనుగోలు వివరాలను రిజిస్టర్ నిర్వహణ ట్యాబ్ ఎంట్రీ లోడింగ్ అన్‌లోడింగ్ ఎలా జరుగుతుందని వారు ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బస్తా 41 కేజీలు మాత్రమే ఉండాలని, ఎక్కువగా తూకం నిర్వహించరాదని కాంట్రాక్ట్ ప్రక్రియ త్వరగా చేయాలని, కొనుగోలు కేంద్రంలో హమాలీ కూలీలను పనికి ఉపయోగపడేలా పెట్టుకోవాలని, త్వరగా ధాన్యాన్ని మిల్లులకు తరలియాలని, వారు అన్నారు. లోడు చేసిన లారీతో కొనుగోలు కేంద్రానికి చెందిన ఎవరో ఒకరు తప్పకుండా వెళ్లి అన్లోడ్ త్వరగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. క్యాబ్ ఎంటి ఎప్పటికప్పుడు చేస్తే రైతుల ఖాతాలో నగదు జమ ఆలస్యం కాదన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా, ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ నీలం సునీత, కవిత, మమత లక్ష్మి , హమాలీలు రైతులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు పద్ధతి మార్చుకోవాలి...

### లేదంటే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ





**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** సమాజంలో అశాంతిని సృష్టించే ప్రయత్నం చేసినా, అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారి ప్రవర్తనపై గట్టి హెచ్చరికలు జారీ చేశారు. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు పాతకక్షలను విడనాడి, సత్ప్రవర్తనతో మెదలాలని సూచించారు. ప్రతి రౌడీ సీటర్ కదలికలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. మొత్తం 8 మంది రౌడీ షీటర్లను తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి సత్ప్రవర్తన కలిగి ఉండేలా బాండ్ ఓవర్ చేయించారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

### కలెక్టర్‌తో ఎమ్మెల్యే కడియం సమీక్ష



**ప్రజాపక్షం/జనగామ :** కొనుగోలు చేసి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు సూచించారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా అంశాలపై బుధవారం జనగామ కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత అధికారులు, కలెక్టర్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా యాసంగి ధాన్యం దిగుబడి పెరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసినా లోడింగ్, అన్‌లోడింగ్‌లో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా ఇందులో ఇప్పటికి 50వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరిగిందన్నారు. మిగతా 50వేల టన్నులు కొనుగోలు చేయాల్సి ఉందని 30వేల క్వింటాళ్లు లోడింగ్‌కు సిద్ధంగా ఉన్నాయన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. అలాగే ఏ రోజు కొనుగోలు చేసి కాంటా పెట్టిన ధాన్యాన్ని అదేరోజు లోడింగ్, అన్‌లోడింగ్ చేసే విధంగా ప్రణాళిక చేయాలన్నారు. మిల్లుల వద్ద స్థలం లేక అన్‌లోడింగ్ చేయడం లేదని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా చూసేలా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, సివిల్ సప్లయ్, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మకు మొక్కులు చెల్లించిన కడియం**

రఘునాథపల్లి మండలం మండెలగూడెం గ్రామంలో దుర్గమ్మ పండుగ జరగగా కడియం శ్రీహరి పాల్గొని మొక్కులు చెల్లించారు. దుర్గమ్మ తల్లి ఆశీర్వాదాలు మండెలగూడెం ప్రజలు అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్థానిక సర్పంచ్ రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ అపర్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా మెడికల్ షాపులు బంద్

**ప్రజాపక్షం/ పెద్ద శంకరంపేట :** మండల కేంద్రంలోని కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎన్. అశోక్ రావు ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛందంగా మెడికల్ షాపులు బంద్ పాటించాయి. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఔషధాలు, నకిలీ ఔషధాలను నిలిపివేయాలని ఇండియా లెవెల్ మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కన్నయ్య గారి రమేష్, చంద్రబాబు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ వాక్ నిర్వహణ

**ప్రజాపక్షం /సంగారెడ్డి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99రోజులు కార్యక్రమాల్లో టూరిజం వారోత్సవం సంబంధర్భంగా బుధవారం పటాన్‌చెరు తౌంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చారిత్ర, సాంస్కృతిక వారసత్వ కట్టడాలు, పరిరక్షించడం, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తౌంబ్స్ పెంపొందించేందుకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని, యువతలో వారసత్వ సంపదపై అవగాహన ఎంతో ఉపయోగమన్నారు. టూరిజం వీక్‌లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు యువత చరిత్రను తెలుసుకొని వారసత్వ సంబంధ పరిరక్షణలో భాగస్వాములు కవాలని పిలుపునిచ్చారు.

## గ్రంథాలయం సందర్శన

**ప్రజాపక్షం/సిద్దిపేట :** యువత పుస్తకాలను చదివి ఉద్యోగాలను సాధించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. చిన్నకోడూర్ మండలంలోని గ్రంథాలయ శాఖను బుధవారం సందర్శించారు.సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అసిస్టెంట్ కనకలక్ష్మి,బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు బంక చిరంజీవి,గ్రామ ఉప సర్పంచ్ కన్నారెడ్డి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న పాలిసెట్ కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:** ఈ నెల 27న పాలిసెట్ కౌన్సిలింగ్. పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్ 2026 వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ 27న ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ పి.జానకి తెలిపారు. పాలిసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు 27 నుంచి 31వరకు ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని, 29న నుంచి జూన్ 3వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ వెబ్ ఆప్షన్లు చెసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జూన్ 6న సీట్ల కేటాయింపు ఉంటుందని, విద్యార్థులు కౌన్సిలింగ్ ద్వారానే కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు. పాలిటెక్నిక్‌లో చేరిన విద్యార్థిని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.

# మెడికల్ దుకాణాల బంద్ సక్సెస్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలో మెడికల్ దుకాణాల బంద్ విజయవంతంగా జరిగింది. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, నారాయణఖేడ్, అందోల్‌లో మెడికల్ బంద్ విజయవంతంగా సాగింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డితో పాటు డివిజన్ కేంద్రాలు, తాలుగా కేంద్రాల్లో, గ్రామాల్లో మందుల విక్రయాలు నిలిచిపోయాయి. బుధవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెల్లవారు జామున నుండే మెడికల్ షాపులు బంద్ చేశారు. షాపుల యాజమానులంతా తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్‌లు సాధనకు పోరాటం చేస్తున్న కార్పొరేట్ డిస్కౌంట్‌ను ప్రభుత్వం అడ్డుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో మందులు సరఫరాను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ ద్వారా అనేక అవాంచనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని మెడికల్ షాప్ యాజమానులు తెలిపారు. కరోనా విపత్కర పరిస్థిలో సమాజాన్ని కాపాడేందుక ప్రతి పోరుని ప్రాణాన్ని నిలబెట్టేందుకు మెడికల్ షాపులు ద్వారా తమ సేవలు అందించామన్నారు. దేశ రక్షణలో భగస్వాములు అయ్యారని తెలిపారు. గ్రామీణ, పట్టణ, మండల కేంద్రాల్లో కూడ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని గౌరవించి మందులను అందిస్తున్నామని చెప్పారు దశాబ్దాలుగా మందుల షాపుల సమాజానికి తోడుగా ఉన్నాయని, వాటిని కాపాడుకోవాలని తెలిపారు. బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈర్ల కృష్ణ, రాష్ట్ర అర్గనైజేషన్ సెక్రెటరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్ష్యులు దశరథ్, కృష్ణ, జ్ఞానేశ్వర్, పట్టణ కార్యదర్శి శశికాంత్, పట్టణ కోశాధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/రామాయంపేట:** రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని బిజెపి ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎటు చూసినా ధాన్యం కుప్పలే కనిపిస్తున్నాయని నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు సగం ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రింబవళ్లు కాపలా కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం మండలంలోని లక్ష్మాపూర్, పర్వతాపూర్, కాట్రియాల, దంతెపల్లి, కిషన్ తాండా తదితర గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిముద్దయిందని తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. దొంగల ధర్మారం, కోమటిపల్లి గ్రామాల్లో రైతులు రోడ్డెక్కినా పాలకుల్లో చలనం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన నిధులు, బస్తాలతో పాటు అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొగుగోళ్లు చేపట్టకుండా రైతాంగాన్ని నష్టేట ముంచుతుందన్నారు. మెదక్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా చేపట్టాలని లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు సంగయ్య, వెల్ముల సిద్ధరాములు, శ్యామలాచారి, పోలీస్ దేవేందర్, ధర్మారం లక్ష్మణ్, బాల్‌రాజు, సిద్ధరాములు, భానుప్రకాష్, సాయి చరణ్, రాజేష్, అనిత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధన లభిస్తుందని ముస్లాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో బుధవారం ముస్లాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను కలిసి పిల్లలు పిఎం శ్రీ క్రింద ఎంపికైన జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పిల్లలను చేర్పించాలని వారు కోరారు. పాఠశాలలో అందిస్తున్న మెరుగైన విద్య, ఉపాధ్యాయుల బోధన, డిజిటల్ తరగతులు, సైన్స్ ల్యాబ్ ,కంప్యూటర్ విద్య, విశాలమైన గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం, విద్యార్థుల ప్రతిభ అభివృద్ధికి, చేపడుతున్న కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల, గురించి తల్లిదండ్రులకు వివరించారు.

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు ,యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, కి ట్లు, తదితర మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను పాఠశాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.పాఠశాల లో జరుగుతున్న విద్యాభివృద్ధికి తమ తోడ్పాటు ఉంటుందని పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపిస్తామని తల్లిదండ్రులు హామీ ఇవ్వడం జరిగిందని హెచ్ఎం రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరప్ప, ఉపాధ్యాయులు జనార్ధన్, సంతోష్, యాదయ్య, కార్యదర్శి స్వరూప తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు డప్ప గోపాల్ మృతి



**ప్రజాపక్షం / హత్నూర :** మండల పరిధిలోని పల్పనూరు గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు డప్పు గోపాల్ ఆర్థిక పరిస్థితులు తాళలేక బుధవారం మరణించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు క్రాంతి, కిరణ్‌లు ఉన్నారు. గోపాల్ మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా పెట్టుకున్న ఆయన దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అమరణ నిరాహార దీక్ష చేశారు. నాడు కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కట్టుబడి ఎన్నో రకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు. పది సంవత్సరాల పరిపాలనలో కెసిఆర్ ఉద్యమ కారులను పట్టించుకోకపోవడంతో వారి కుటుంబాలు చెల్లా చెదరై పోయాయి. ఎంతో మంది ఉద్యమకారులను పరిశ్రమల నుండి తీసివేస్తే తినడానికి తిండి లేకుండా రోడ్డున పడిన కుటుంబాలు చాలానే ఉన్నాయి. ఆ తరువాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన తెలంగాణ ఉద్యమ కారులను పట్టించుకోవడం లేదంటూ మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అందుబాటులో పచ్చి రొట్ట విత్తనాలు

వ్యవసాయ అధికారి కవిత

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మాసాయిపేట మండల రైతులకు తెలియజేయునది ఏమనగా వ్యవసాయ శాఖ ద్వారా50 సబ్సిడీ పైన జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి కవిత తెలిపారు. 30కిలోల బస్తా ధర రూ.2452.50 చెల్లించి పొందాలని తెలిపారు. రైతులు పట్టాదారు పాసబుక్, ఆధార్ కార్డు,సెల్ నెంబర్ , జిరాక్స్ తెచ్చి ఆన్లైన్ పర్మిట్ తీసుకొని స్థానిక అగ్రోస్ దుకాణంలో పొందాలని సూచించారు. ఎకరానికి 1215 కిలోలు విత్తనం సరిపోతుంది. సుమారు విత్తనం వేసిన తర్వాత 40 45 రోజుల్లో నేలలో కలియదున్నాలి. పచ్చి రొట్టె ఎరువుల వాడకం ద్వారా నేల యొక్క ఆరోగ్యం, నీటి నిల్వ సామర్థం పెంపు,భూసారం పెంపుదల, నత్రజని, భాస్వరం, పోటాష్ ఎరువులు సేంద్రీయంగా నేలకు అందజేయబడునని ఆమె తెలిపారు. కావున రైతులు సబ్సిడీ విత్తనాలు వినియోగించుకోగలరు. అని ఆమె కోరారు.

## ఆయిల్ పామ్ సాగుపై నేడు రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆదేశాను సారము వ్యవసాయ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9.00 గంటలకు స్థానిక రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుపై సమగ్ర వివరణ పై లివ్ పామ్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ రంగనాయకులు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ జెడ్పీటీసీలు ఎంపీటీసీలు, రైతులు, ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సుకు అందరూ హాజరు కావలని సూచించారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ వేడుకలు



**ప్రజాపక్షం / గజ్వేల్:** వర్గల్ మండలం నెంటూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మతల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని వివరించారు. మొదటగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు నీరుడి నాగరాజు, లింగ ఆంజనేయులు, భాస్కర్, లింగ ప్రశాంత్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధూపదీప నైవేద్య పథకం ఆలయాల సామాజిక తనిఖీ

**ప్రజాపక్షం/గజ్వేల్:** దేవాదాయ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన థర్డ్ పార్టీ ఎంక్వయిరీ ధూపదీప నైవేద్య పథకం పరిధిలోని ఆలయాల్లో అర్చన విధివిధానాలపై సామాజిక తనిఖీ చేపట్టగా, బుధవారం వర్గల్ మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం, శంభు లింగేశ్వర స్వామి ఆలయం, జబ్బాపూర్, సింగాయిపల్లి, తునికి ఖల్సా గ్రామాలలో ధూప దీప నైవేద్య పథక ఆలయాలను సోషల్ ఆడిటర్ దిలీప్ కుమార్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలులో భాగంగా దేవాలయాల పనితీరు, పూజారుల, ఆగమ పూజా విధానాలు, వ్యవహారాలు తెలుసుకున్నారు. అలాగే ఆలయానికి సంబంధించిన భూములు, ఇతరత్రా ఆస్తులు, సమస్యలు తదితర తెలుసుకోవడానికి సామాజిక తనిఖీ చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఆయన వెంట సిద్దిపేట జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య పంతులు, వివిధ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎఐటియుసి ఆధ్వర్యంలో మెమోరాండం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మోటపలకుల రమేష్ ఆదేశానుసారం కెటికె 1 లో పనిచేసే కార్మికుడు సంపత్ కుమార్ న్యాయం చేయాలని కోరుతూ అన్ని గనులపై మేనేజర్లకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. 2024 లో కేటీకే 1 ఇంక్లైన్ లో పని చేస్తున్న వన్నె సంపత్ కుమార్ మొ దటి షిఫ్ట్ డ్యూటీ కి వెళ్తున్న క్రమంలో యాక్సిడెంట్ జరిగినది. స్థానిక సింగరేణి హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా కార్పొరేట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ కు రిఫరల్ చేశారు. ట్రీట్మెంట్ తీసుకుంటూ సంపత్ కుమార్ మరణించారు. హైదరాబాద్ కు రిఫరల్ చేసిన కాపీలో మద్యం సేవించి ఉన్నాడు అని, ఏసిఎంఒ డాక్టర్ పద్మజ పొరపాటుగా రాసి పంపడం వల్ల సదరు వ్యక్తికి కోటి 1,00,00,000 ఇన్సూరెన్స్ క్లెయిమ్ కాకపోవడం జరిగింది. దీని పూర్తి ఏసిఎంఓ తప్పిదం పరిగణించవలిసింది. పోస్టుమార్టం రిపోర్ట్స్, పోలీస్ అధికారుల రిపోర్ట్ లో ఆల్కహాల్ సేవించి లేదు అని నిర్ధారణ అయిన సిఎంఓ చేసిన తప్పిదానికి సంపత్ కుమార్ కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగింది. కాబట్టి యాజమాన్యం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని సంపత్ కుమార్ కుటుంబానికి కోటి రూపాల ఇన్సూరెన్స్ వచ్చేలా చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ గంగారపు శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నరేష్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ కా, అహ్మద్ ఖాన్, గార, షిఫ్ట్ ఇంచార్జీలు వసంత్ సాంబ, దేవా, జి.శ్రీనివాస్,మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ,కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## మందుల దుకాణాల బంద్ సంపూర్ణం

**ప్రజాపక్షం/మంగపేట :** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు బుధవారం మండల వ్యాప్తంగా మెడికల్ షాప్ నిర్వాహకులు సంపూర్ణ మద్దతును తెలుపుతూ షాపులు మూసేశారు. ఈ బంద్ లో భాగంగా మండలంలోని మెడికల్ షాప్ యజమానులు కమలాపురం నుండి రాజుపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలు, భారీ డిస్కౌంట్లు, నకిలీ ప్రిస్క్రిప్షన్లు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మెడికల్ షాపు యజమానులు డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బర్ల సంజీవరెడ్డి, సెక్రెటరీ సామల సాంబశివరావు, కోశాధికారి వాలాద్రి శ్రీనివాసరెడ్డి మెడికల్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/కొడిపల్లి:** అఖిల భారత ఔషధ విక్రయ సంఘాల పిలుపుమేరకు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుల ఆదేశాల అనుసారం బుధవారం నిర్వహించిన దేశవ్యాప్తంగా ఒక్కరోజు మెడికల్ షాప్ ల బంద్ విజయవంతం అయిందని, కొడిపల్లి కొల్చారం చిలిపిచెడు ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం మనోహర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆన్లైన్ ఔషధ అమ్మకాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని నిరసిస్తూ తలపెట్టిన బంద్ కు గాను అసోసియేషన్ పరిధిలో గల 44 మెడికల్ షాపులు సంపూర్ణంగా బంద్ చేసి ఐక్యతను చాటినందుకు ప్రతి మెడికల్ షాప్ యజమానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిసిఎ ఆజ్ఞానుసారం జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఆదేశాల కట్టుబడి అత్యవసర ఔషధాలను రోగులకు ఆయా మెడికల్ షాప్ లో ఇవ్వడంతో పాటు డిఐ ప్రత్యేకించి ఎన్నుకోబడిన షాపుల ద్వారా సైతం అత్యవసర ప్రాణాపాయ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఔషధాలను సరఫరా చేయడం జరిగింది. తోటి మెడికల్ షాప్ల యజమానులు అఖిల భారత కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ మెడికల్ షాపులను తెరిచి మందులను ఉంచినట్లయితే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వారు హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సంపూర్ణ బంద్ ను ప్రజలు గమనించి సహకరించాలని అలాగే ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులు సైతం వారి సంపూర్ణ మద్దతును ప్రకటించాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. అఖిల భారత మెడికల్ షాపుల బంద్ లో భాగంగా ఏరియా మెడికల్ షాప్ల బంద్కు సహకరించిన ప్రజలకు పరోక్షంగా మద్దతు పలికిన ఆర్ ఎంపి పిఎంపి వైద్యులకు అసోసియేషన్ తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏరియా కోశాధికారి వెంకన్న, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, కాలేరు శ్రీనివాస్, రాజా గౌడ్, రెడ్యా, ఏరియా సభ్యులు నరసింహా రెడ్డి, హరీష్ రెడ్డి, హరి శంకర్ గౌడ్, అనిల్ కుమార్, ప్రశాంత్, ఆసిఫ్, ప్రేమ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంఎస్ఎఒ నిధులతో బోరు మోటార్ల అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నందిగామ, తిప్పనగుల్ల గ్రామాలలో బోరు మోటర్ల ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం ప్రారంభించారు. రెండు గ్రామాల ప్రజలు ఆయనకు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. తిప్పనగుల్ల గ్రామంలో డప్పు చప్పులతో సభాస్థలి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర సేనా రెడ్డి మాట్లాడుతూ నార్లాపూర్, తిప్పనగుల్ల, షౌకత్ పల్లి, మారుమూల గ్రామాలకు అనేక సమస్యలు ఉన్నాయని తెలియజేయడం జరిగింది. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం లోని దాదాపు 3 వేలకు పైగా సొంత నిధులతో బోర్లు వేయించడం జరిగిందన్నారు. మోటార్లను కూడా అందజేస్తూ ప్రజలకు అనేక సేవలందిస్తున్నామన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా కొడుకు నేను ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేకపోయారని ప్రస్తుతము ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యము, తెల్ల రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కష్టసుఖాలను కాంగ్రెస్ ప్రభుత్వము తీరుస్తుందన్నారు. తిప్పనగుల్ల గ్రామానికి దాదాపు 20 స్తంభాలు వరకు వేయిస్తానన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య కూడా తీరుస్తమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ మంజుల రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సూరా రాములు, నందిగామ ఉప సర్పంచ్ అంజిరెడ్డి, చల్మేడ సర్పంచ్ మల్లేశం, నస్కల్ సర్పంచ్ లక్ష్మా గౌడ్, నిజాంపేట టౌన్ మాజీ అధ్యక్షుడు నజీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, చల్మేడ ఉప సర్పంచ్ మహేష్, లింగుస్వామి, గుమ్ముల అజయ్, హృతికేష్, మధు, బోయిని నాగరాజు, రాజేష్, పంజా బాబు, టంకరి ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ శ్రీనివాస్, కొమ్మాట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** భారత ఎన్నికల సంఘం రాజ్యాంగంలో ఆర్టికల్ 324 ప్రజాప్రతినిధుల చట్టం 1950లోని సెక్షన్ 21 ప్రకారం 1 అక్టోబర్ 2026 అర్హత తేదీగా నిర్ణయించి ప్రత్యేక ఓటరు జాబితాను సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దశల వారీగా నిర్ణత షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 15 నుండి 24వరకు సిబ్బందికి శిక్షణ ప్రింటింగ్ తదితర ఏర్పాట్లు చేపట్టాలని, జూన్ 25న నుండి జూలై 24 వరకు ఇంటింట సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఇప్పటికే ఉన్న ఓటర్లకు ముందుగా కొంత సమాచారం ఉందని, ఎన్యూమరేషన్ ఫారాలను రెండు ప్రతులుగా అందజేస్తారని, ఫారం ఏలా నింపాలనే దానిపై మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. బిల్ వోలు ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లను అడిగి వివరాలు తెలుసుకోవాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించిందని, జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుంది. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాను బిల్ వోలు సరియైన పద్ధతిలో ఫారం నింపాలని, అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి పూర్తి చేసిన ఫారాలను సమర్పించాలని కోరారు.

## యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/జగదేవ్పూర్:** అప్పుల బాధతో ఓ యువకుడు ఉరి వేసుకోని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన జగదేవ్పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోనకల్లూరి వెంకటేష్(30) నూతన ఇంటి నిర్మాణం కోసం కొంతమంది వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసినట్లు తెలిపారు. అప్పులు ఎక్కువ కావడంతో మానసిక వేదనకు గురైన ఆతడు మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దులానికి చున్నితో ఉరి వేసుకోని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఆతని భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని విచారణ నిర్వహిస్తున్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

### ప్రిన్సిపాల్ ప్రవీణ

**ప్రజాపక్షం/రేగోడు:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రత్యేక విద్య వారోత్సవాలు 11నుండి 20వ రకు నిర్వహిస్తామని దీనిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాల న్నారు విద్యార్థులకు వాలీబాల్ చెస్ క్యారం బోర్డ్ క్రికెట్ కంప్యూటర్ శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు విద్యార్థులకు బుక్స్ పెన్నులు బహుమతులు ఇస్తామనిఅన్నారు స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు




## సరస్వతీ పుష్కరాల సందర్భంగా గ్రామస్తులకు ప్రత్యేక అనుమతి

### ఆధార్ చూపిస్తే వాహనాలకు ప్రవేశం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం కు భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్ తెలిపారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన స్థానికులు వాహనాలతో బయట ప్రాంతాలకు వెళ్లి తిరిగి రావడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక అనుమతి కల్పించారు. గ్రామస్తులు తమ ఆధార్ కార్డు చూపిస్తే,వారి బైకులు, కార్లు చెక్పోస్టుల వద్ద అనుమతించి లోపలికి ప్రవేశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. భక్తుల రద్దీ కారణంగా విధించిన ట్రాఫిక్ నియమాలను గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు.

## కోట గుళ్ల శిల్ప సంపద అద్భుతం

### ఆధ్యాత్మిక యోగ గురువు స్వామి అంబర



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల దేవాలయ శిల్ప సంపద ఎంతో అద్భుతమని ఆధ్యాత్మిక యోగ గురువు స్వామి అంబర అన్నారు. బుధవారం స్వామి అంబర యోగ బృందం కోటగుళ్లను సందర్శించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి, ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట యోగ బృందం శిరీష రవితేజ, పవన్, కృష్ణ మహేందర్ జీవన్, వినిల్ ,రాణి తదితరులు ఉన్నారు.

# పుష్కరాల భక్తులకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

### జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్

**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** నేటి నుండి ప్రారంభం కానున్న సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో పోలీస్ అధికారులలు పుష్కరాల భక్తులకు పటిష్ట భద్ర తా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ అన్నారు. మే 21 నుండి జూన్ 01 వరకు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ పోలీస్ అధికారులతో ఏర్పాట్ల పనులను పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా చ ర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, ఘాట్ల వద్ద భ ద్రత, పార్కింగ్ ప్రాంతాలు, హెలిప్యాడ్ భద్రత, క్యూ లైన్ల నిర్వహణ, పరిశీలించడం జరిగిందని, తప్పిపోయిన వారి సహాయక కేంద్రాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పు డు అప్రమత్తంగా ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయ ం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి సూచనలు పాటిస్తూ పుష్కరాలను సురక్షితంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు.



## మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** విధి వక్రీకరించి రోడ్డుప్రమాదంలో మృత్యువాత పడ్డ మిత్రుడు తోగిటి వాసు (32) కుటుంబానికి అండగా నిలుస్తూ అతని కాలేజీ మిత్రులు రూ.45 వేలు ఆర్థికసాయంగా అందించి ఔదార్యాన్ని చాటారు.ధర్మపురి పట్టణానికి చెందిన తోగిటి వాసు తండ్రి కొన్నేళ్ల క్రితమే రోడ్డుప్రమాద రూపంలో మృత్యువాత పడగా చిన్నవయసునుండే కుటుంబభారాన్ని మోస్తూ స్వర్ణకారు షాపులో కార్మికుడిగా పనిచేస్తున్న వాసు సైతం ఈనెల 10న రాత్రి ట్రాక్టర్ ఢీకొనడంతో దుర్మరణం పాలయ్యాడు. మృతుడికి తల్లి వరలక్ష్మి ఇద్దరు అక్కలున్నారు.బుధవారం జరిగిన వాసు పెద్దకర్మకు వారంతా హాజరై అ తని తల్లి,సోదరీమణులను ఓదార్చి సమకూర్చుకున్న డబ్బును వారికి అందించి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గడప గణేష్, ప్రశాంత్, అనిల్ కుమార్, రంజిత్, గంగారాజన్, వినోద్ కుమార్, మహేష్, వెంకటేష్,బుర్ర మహేష్, వినోద్, అనిల్ ఉన్నారు.

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి మండలంలోని బోదరి నక్కల చెరువు గూడెం గ్రామానికి చెందిన మారీనేని రమ్య (21) మానసిక సమస్యలతో బాధపడుతూ బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ధర్మపురి ఎస్సై గురుక మహేష్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.బోదరి నక్కల చెరువు గూడెంకు చెందిన మారినేని లచ్చన్నకు ముగ్గురు కూతుళ్లుండగా రెండో కూతురైన రమ్య ఇంటర్మీడియట్ చదివుతూ మధ్యలోనే ఆపేసి స్థానిక గ్రామపంచాయతీ లో కొంత కాలం పనిచేసి 6నెలల క్రితం పనిమానేసింది.అప్పటి నుండి ఎవరితోనూ మాట్లాడక మౌనంగా వుంటోంది. కాగా బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో తమ గుడిసె వద్ద ఉన్న చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.కొన్నినెలలుగా మానసికంగా బాధపడుతూ జీవితంపై విరక్తితో ఉరివేసుకొని మృతి చెందినట్లు తండ్రి లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ఎస్సై మహేష్ తెలిపారు.

## సమస్యల రహిత పట్టణంగా ధర్మపురి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి క్షేత్రాన్ని సమస్యల రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.ధర్మపురి పురపాలక సంఘం పరిధిలోని 7వ వార్డులో బుధవారం నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సహకారంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్లు,మురుగుకాల్వల నిర్మాణ పనులు ప్రారంభం కావడంపట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామయ్య,7వ వార్డు కౌన్సిలర్ విజయ్ బాబు,13,15 వార్డు కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్, వొజ్జల లక్ష్మ ణ్, మున్సిపల్ అధికారులు సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో తీవ్రమైన జాప్యం జరగడంతో కష్టపడి పండించే అన్నదాత హరిగోశపడుతున్నాడని కానీ ప్రభుత్వం మాత్రం పట్టింపే లేనట్టు చోద్యం చూస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అనుప్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కేంద్రాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సందర్శించి నిలిచిపోయిన మొక్కజొన్న వరి ధాన్యం కుప్పలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంట కేంద్రాలకు తరలించి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కొనుగోలులో జాప్యం, గన్ని సంచులు లేక అమాలి కొరతతో మొక్కజొన్న రైతులు పడుతున్న తంటాలు అన్నీ ఇన్ని కావని రైతులను ఇబ్బందులు పెట్టిన ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేవని ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే మొక్కజొన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి వెనువెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని, లేనియెడల నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన బిజెపి పార్టీ రోడ్డెక్కి ఉద్యమిస్తుందని హెచ్చరించారు .అంతకుముందు ఆర్డీవో నరసింహారావు తో ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యంపై రైతులు పడుతున్న బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ,జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి , వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముష్కరి రాజ్ కుమార్, నాయకులు భూక్య శేఖర్, గడ్డం నర్సరెడ్డి, గజ్జి శీను కాంతాయ చారి భూమా గౌడ్ శ్రీహరి, ఎర్ర రాజు,వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రాహుల్ గాంధీపై వ్యక్తిగత విమర్శలు తగవు

కాంగ్రెస్ నాయకుల ఫైర్-డా. బెజ్జారపు శ్రీనివాస్



**ప్రజాపక్షం /మెట్‌పల్లి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు బంగారం కొనవద్దని, పెట్రోల్ వినియోగం తగ్గించాలని సూచనలు చేస్తూ తానేమో విలాసవంతమైన జీవి తం గడపడం సరైంది కాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ విమర్శించారు. దేశంలో కోట్లాది మంది విశ్వబ్రాహ్మణులు, బంగారు వృత్తిదారులు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు బంగారం వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే సాధారణ కుటుంబంలో పుట్టి దేశం కోసం తమ ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుం టూ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.ప్రజల కష్టాలు అర్థం చేసుకోకుండా బీజేపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు.ప్రజల జీవితాలను మెరుగుపరిచే విధానాలపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం ద్వారా ప్రజలను మరింత దిగజార్చే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ అభివృద్ధి, ప్రజల ఉపాధి, రైతుల సమస్యలు, యువత ఉద్యోగాలపై దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అవుట్ల లక్ష్మ ణ్ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అలజడులు సృష్టించడం అవివేకం




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరిగిన బోనాల జాతర వివాదంపై బహుజన సమాజ్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల రాజనర్సయ్య,పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే క్రమంలో, బహుజన వర్గాల వారు బోనాలు తీయడాన్ని కొందరు అడ్డుకోవడం సరైనది కాదన్నారు.గతంలో బీసీ ,ఎస్సీ,ఎస్టీ వర్గాలన్నీ ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు,ఉత్సవాలు జరుపుకునేవారని వారు గుర్తు చేశారు.కానీ నేడు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నప్పటికీ, మనుషుల్లో కుల,మత బేధాలు రావడానికి అగ్రవర్ణ ధోరణులు,పెట్టుబడిదారీ రాజకీయ వ్యవస్థలు,మనువాద పార్టీలే కారణమని మండిపడ్డారు.సమాజంలో ఇలాంటి వ్యత్యాసాలను పెంచి పోషిస్తూ, విచక్షణ కోల్పోయి అలజడులు సృష్టించడం కొందరి అవివేకానికి నిదర్శనమని వారు స్పష్టం చేశారు.ఇప్పటికైనా పట్టణాల్లో,గ్రామాల్లో ఉండే బీసీ,ఎస్సీ,ఎస్టీ బహుజన బిడ్డలంతా ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని,అలాగే అంతా ఒక్కటై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో ఇలాంటి వివక్షాపూరిత సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,కార్యవర్గ సభ్యులు బొంకురి రమేష్,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య,పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద తదితరులు పాల్గొన్నారు.

## కూనారం పరిశోధన కేంద్రంలో మే 23 నుండి విత్తన వారోత్సవాలు

జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న విత్తన మేళాలో భాగంగా, కూనారం వ్య వసాయ పరిశోధన కేంద్రంలో ఈ నెల 23 నుండి 30 వర కు విత్తన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కూనారం పరిశోధన కేంద్రం కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కూనార్గం పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన అత్యుత్తమ రకం కూనారం సన్నాలు కె.ఎన్.ఎమ్ 1638 పౌండేషన్ విత్తనం సుమారు 250 క్వింటాళ్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని,10 కిలోల విత్తన సంచి ధర రూ. 750 గా ఉందని, ఈ రకం విత్తనం కొనుగోలు చేయడానికి ఆసక్తి కలిగిన రైతులు ఈ నెల 22వ తేదీ నుండి అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని, పరిమిత పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉన్నందున, ప్రాంతీయ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విత్తన బు కింగ్ ఇతర పూర్తి వివరాల కోసం 8333818202 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని డాక్టర్ బి. సతీష్ చంద్ర ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హనుమాన్ దేవాలయ కమిటీ నియామకం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన హనుమాన్ దేవాలయ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి,ఉపాధ్యాక్షులు తమ్మటి నరేష్, ప్రధాన కార్యదర్శి సామల్ల మహేష్ కోశాధికారి జవ్వాజీ నర్సయ్య,సంయుక్త కార్యదర్శి పాలెపు దశ కుమార్, సలహాదారులుగా కొల్లూరి వేణు, కొడిమ్యాల లింగమూర్తి, దండ వేణి గంగారాజం,కంటే నాగభూషణ్,నేతుల సోమయ్య, బొమ్మన ముత్తయ్య ,గుండా ఆనంద్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి దేవాలయ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని, ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, జిల్లా ఆత్మ చైర్మన్ గంగారెడ్డి,ఉపసర్పంచ్ సాయి రెడ్డి,గ్రామ నాయకులు, వార్డు సభ్యులు,గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రమేష్

**ప్రజాపక్షం /మెట్‌పల్లి:** మెట్‌పల్లి పట్టణానికి చెందిన అన్నపూర్ణ అనే మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు ఆనంతుల రమేష్‌ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే రమేష్ రక్తదానం చేయడానికి అంగీకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసి మహిళ ప్రాణ రక్షణకు సహకరించిన రమేష్‌ను కుటుంబ సభ్యులతో పాటు స్నేహాలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్,తదితరులు అభినందించారు.

## పెన్షన్ లబ్ధిదారుల లైవ్ అథెంటికేషన్ పరిశీలన

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్ లబ్ధిదారుల లైవ్ ఆథెంటికేషన్ కార్యక్రమం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కొనసాగుతోంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల కలిసి రేగుంట ప్రాంతంలో నిర్వహిస్తున్న చేయూత పెన్షన్ లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఇంకా ఆథెంటికేషన్ చేయించుకోని లబ్ధిదారులు సంబంధిత వార్డు కార్యాలయాలను సంప్రదించి త్వరగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం. ప్రగతి,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళానగర్‌లో నూతన కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని 10వ వార్డు కళానగర్ పరిధిలో ప్రజలకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారిన పాత కల్వర్టును తొలగించి ఆ స్థానంలో నూతన కల్వర్టు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ బుధవారం భూమిపూజ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, చాలా కాలంగా శిథిలావస్థకు చేరిన ఈ కల్వర్టు ప్రమాదాలకు నిలయంగా మారడంతో వార్డు ప్రజల భద్రత దృష్ట్యా మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి నూతన నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది ,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆసుపత్రి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్ సాయంతో తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, కౌన్సిలర్ కాజా అజీముద్దీన్. డా. అమరేశ్వర్, మున్సిపల్. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన అందించడమే లక్ష్యంగా ఈ ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు.